జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 25 | సెప్టెంబర్ | 2026 ◆ పేజీలు : 6



## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



- లోతట్టు ప్రాంతాలపై ఉభయ జిల్లాల కలెక్టర్లు, అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- కలెక్టర్లకు ఫోన్ చేసి నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశాలు

**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి** అల్పపీడనం ప్రభావంతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచించారు. ఈ మేరకు గురువారం ఉభయ జిల్లాల కలెక్టర్లతో ఫోన్ లో మాట్లాడారు.లోతట్టు ప్రాంతాలు,వాగులు, చెరువులు, వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అవసరమైన చోట

మిగతా 2 లో...

## గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరు పై ఉండాలి ఎమ్మెల్యే రాగమయి



- గణేష్ నిమజ్జనం లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి
- వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గణేష్ గణనాథుని పూజల్లో ఎమ్మెల్యే

**సత్తుపల్లి సెప్టెంబర్24(ప్రజాజ్యోతి)** గణేష్ నవరాత్రులు పురస్కరించుకొని,గురువారం నిమజ్జన కార్యక్రమం ఏర్పాట్లు చేయగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ వినాయక మండపాలు పూజల్లో పాల్గొని నిమజ్జనం కోసం ఊరేగింపులో పాల్గొన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని జెవిఆర్ పార్క్, ఎన్టీఆర్ కాలనీ, బైపాస్ రోడ్డు, వేంసూర్ రోడ్, షాదిఖానా వద్ద, నేతాజీ రోడ్,పలు వార్డులలో ఏర్పాటుచేసిన గణనాథుని పూజల్లో పాల్గొని నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆమెను సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవరాత్రులు పూజించి, కొలువైన గణనాథుడు ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలని, నిమజ్జనం పట్ల

మిగతా 2 లో...




## పోయిరా... బొజ్జ గణపయ్య

- గంగమ్మ చెంతకు గణేశ్వరుడు ఘనంగా నిమజ్జనం
- భక్తుల కోలహల మధ్య ముగిసిన గణనాధుని నిమజ్జోత్సవం
- డప్పు చప్పుల నృత్యాలతో హోరెత్తిన నిమజ్జన శోభాయాత్రలు
- భారీ బందోబస్తు మధ్య ప్రశాంతంగా సాగిన నిమజ్జనం
- గణపతి బప్పా మోరియా నినాదాలతో మారు మోగిన ప్రధాన నిమజ్జన ప్రాంతాలు
- గణేష్ నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు
- చెరువులు జలాశయాలు వద్ద అప్రమత్తం
- నిమజ్జన వేళ అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు

**పాలేరు ఆర్.సీ సెప్టెంబరు 24 ప్రజా జ్యోతి**

గణేష్‌నిమజ్జన ఏర్పాట్లును పరిశీలించిన కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ సైదులు, ఎస్.ఐ నాగరాజు, ఎంపీడీవో జస్వంత్ కుమార్, గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా సురక్షితంగా నిర్వహించేందుకు రెవిన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, ఇరిగేషన్, వైద్యశాఖ, మత్స్య పరిశోద శాఖ, ఫైర్ స్టేషన్, వివిధ శాఖలు చేపట్టన ఏర్పాట్లను వివిధ శాఖ అధికారులతోని ఉదయం 6 గంటల నుండి క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలిస్తున్నారు. సంబంధిత అధికారులుతో కలిసి జీలచెరువు గ్రామంలో ఊర చెరువులో నిమజ్జన కేంద్రాన్ని సందర్శించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని అధికారులను కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కూసుమంచి తాసిల్దార్ సైదులు ఆదేశించారు. నిమజ్జన కేంద్రంలో భారీ గేట్లు, లైటింగ్, పారిశుధ్యం, తాగు నీరు, వైద్య, సదుపాయాలు

మిగతా 2 లో...

## ఏఈఓ బాణోత్ కళ్యాణ్‌పై ఆరోపణలపై అధికారుల దర్యాప్తు

- ► 22 మందికి పైగా బాధితుల వివరాలపై అధికారుల ఆరా
- ► డబ్బుల లావాదేవీలు, ఫిర్యాదులపై కొనసాగుతున్న విచారణ

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** "మాటే మంత్రం.. హామీనే ఆయుధం" శీర్షికన ప్రజా జ్యోతి ప్రచురించిన కథనానికి.జిల్లా అధికార యంత్రాంగం స్పందించింది. తిరుమలాయపాలెం మండలం బీరోలు పరిధిలో వ్యవసాయ శాఖలో అధికారిగా పనిచేస్తున్న బాణోత్ కళ్యాణ్‌పై పలువురు రైతులు, యువకులు, మాజీ సర్పంచులు, గ్రామస్థులు చేసినట్లు పేర్కొన్న ఆర్థిక లావాదేవీల ఆరోపణలపై సంబంధిత అధికారులు.గురువారం దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. నిన్నటి కథనంలో పలువురు వ్యక్తుల నుంచి వివిధ కారణాలతో నగదు తీసుకున్నారని, తిరిగి చెల్లిస్తానని హామీ ఇచ్చినప్పటికీ జాప్యం జరిగిందని బాధితులు ఆరోపించిన అంశాలను ప్రస్తావించారు. కథనం వెలువడిన అనంతరం ఈ వ్యవహారం అధికారుల దృష్టికి వెళ్లడంతో బాధితుల వివరాలు, ఫిర్యాదులు, లావాదేవీలకు సంబంధించిన ఆధారాలను సేకరించే ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు 22 మందికి పైగా బాధితులు ఉన్నట్లు సమాచారం అందడంతో ఒక్కొక్కరి నుంచి ఎంత మొత్తం తీసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి, నగదు లావాదేవీలు ఎలా జరిగాయి, వాటికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయా అనే అంశాలపై అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. బచ్చోడు గ్రామానికి చెందిన రామనబోయిన మహేష్‌కు సంబంధించిన రూ.95 వేల వ్యవహారాన్ని కూడా

మిగతా 2 లో...

## సర్ పేరుతో ఓట్ల తొలగింపు

- ఈసీ బీజేపీకి తొత్తుగా మారింది
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఫైర్
- ఎన్నికల కమిషన్ తీరుపై ఘాటు విమర్శలు
- జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** కేంద్ర ఎన్నికల సంఘం సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పేరుతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగిస్తోందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఘాటుగా విమర్శించారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ఈసీ తాజాగా సుప్రీంకోర్టులో వేసిన అఫిడవిట్ పూర్తిగా అసమంజసంగా ఉందన్నారు.అనుమానాలను స్వీకరించం, ఆ అంశాన్ని కమిషన్ పరిశీలిస్తుంది అని క్యాబినెట్ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లామని సమాధానం చెప్పడం సిగ్గుచేటు. 10 ఏళ్లలో 14 సార్లు ఇద్దరు ఎన్నికల కమిషనర్లు ఇలా చట్టవిరుద్ధంగా చర్యలు చేపట్టారని వారిలో ఆరోపించారు. 2025 జూన్ నుండి ఇప్పటిదాకా సర్ లో భాగంగా 30 రాష్ట్రాలు, కేంద్రపాలిత

మిగతా 2 లో...

## ఏఈఓ బాణోత్ కళ్యాణ్‌పై ఆరోపణలపై అధికారుల దర్యాప్తు

(మొదటి పేజీ తరువాయి...)

అధికారులు పరిశీలించే అవకాశం ఉంది. డబ్బులు తిరిగి చెల్లిస్తానని హామీ ఇచ్చి చెక్కు ఇచ్చారని, బ్యాంకులో జమ చేయగా చెల్లింపు జరగలేదని మహేష్ పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ అంశానికి సంబంధించిన పత్రాలు, ఫిర్యాదులపై కూడా వాస్తవాలను నిర్ధారించాల్సి ఉంది. అలాగే బాణోత్ కళ్యాణ్ గతంలో పనిచేసిన ప్రాంతంలో రైతు బీమా నగదు వ్యవహారానికి సంబంధించి ఆరోపణలు, శాఖాపరమైన చర్యలు ఎదుర్కొన్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆ అంశంపైనా అధికారిక రికార్డుల ఆధారంగా స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం బాణోత్ కళ్యాణ్‌పై వచ్చిన అంశాలన్నీ ఆరోపణల దశలోనే ఉన్నాయి. వాటిలో ఏవి వాస్తవం, ఏవి కాదనే విషయం అధికారుల సమగ్ర దర్యాప్తు అనంతరం తేలాల్సి ఉంది. బాధితులు పేర్కొంటున్న మొత్తాలు, లావాదేవీల వివరాలు, అందుబాటులో ఉన్న ఆధారాలు, సంబంధిత అధికారుల వివరణలను పరిశీలించిన తర్వాతే పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ప్రజా జ్యోతి కథనంపై అధికారులు స్పందించి దర్యాప్తు ప్రారంభించడంతో ఈ వ్యవహారంలో తదుపరి పరిణామాలపై మండల ప్రజల్లో ఆసక్తి నెలకొంది.

## సర్ పేరుతో ఓట్ల తొలగింపు

(మొదటి పేజీ తరువాయి...)

ప్రాంతాల్లో 13 కోట్లకు పైగా ఓట్లను తొలగించారు. ఇది ఓట్ల తొలగింపు కాదు, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే" అని ఆయన మండిపడ్డారు. ఈసీ తీరుపై దేశవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతోందని, అందుకే ఢిల్లీలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సీఈసీ జ్ఞానేష్ కుమార్ కు వ్యతిరేకంగా నిరసన తెలిపారని గుర్తుచేశారు.బీజేపీతో కలిసి ఓట్ల చోరీకి కుట్ర బీజేపీ, ఆరెస్సెస్, ఈసీలు కలిసి ఓట్ల చోరీ ద్వారా దేశద్రోహ చర్యకు పాల్పడుతున్నాయి. బీహార్, మహారాష్ట్ర,తమిళనాడు,పశ్చిమ బెంగాల్ లో నిరసనలు చిన ఆసాంతం ఎన్నికలను రద్దు చేసి మళ్ళీ బ్యాలెట్ పేపర్ తో ఎన్నికలు నిర్వహించాలి. సీఈసీ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి, ఆయనను అరెస్టు చేయాలి. గతేదాది కాలంలో ఈ నిర్ణయాలను పూర్తి కమిషన్ ఏకగ్రీవంగా తీసుకోలేదు, కేవలం కొందరు అధికారుల ఇష్టానుసారంగా జరుగుతోందని ఆయన ఆరోపించారు.కొత్త ఓటరు అంటే ఎవరో తెలియదని, తల్లిదండ్రులు,తాతల పేర్లను నింపడానికి తీసుకొచ్చిన పారంఫారం మార్పులు చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని,చట్టాల్లో మార్పులు చేయకుండా ఫారం -6 ను మార్చలేరని అన్నారు. ఈసీ తీరు బ్రిటిష్ పాలనను తలపిస్తోందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీ వీధి పోరాటం చేస్తుందని, దేశ ప్రజలు ఎప్పుడో బీ జెపి పార్టీని అభిశంసించారని, ఈ పోరాటం ఆగదని జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ స్పష్టం చేశారు.

## గణనాథని ఆశీస్సులు ప్రతి ఒక్కరు పై ఉండాలి



(మొదటి పేజీ తరువాయి...)

ప్రత్యేక శ్రద్ధలు తీసుకొని, జాగ్రత్తలు పాటించాలని, కచ్చితంగా పోలీస్ సహాయ సహకారాలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. నిమజ్జనం ఏర్పాట్లను దగ్గరుండి ప్రారంభించారు. నిమజ్జనంలో చిన్నారులు చేసిన సందడిని ఆసక్తికరంగా తిలకించారు. ఆమె వెంట మునిసిపల్ చైర్ పర్సన్ రెహనా కమాన్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి,పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి...)

ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. 24 గంటలూ అందుబాటులో ఉండే కంట్రోల్ రూమ్, టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా ప్రజలకు తక్షణ సహాయం అందించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, వాగులు, చెరువులు, వరద ప్రవాహ ప్రాంతాల వైపు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు.

# పోయిరా.. బొజ్జ గణపయ్య

(మొదటి పేజీ తరువాయి...)

క్రేన్లు ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాటను పర్యవేక్షిస్తూ నిమజ్జనం పూర్తయ్యేంత వరకు అధికారులు అప్రమ త్తంగా ఉండాలని ఆయన సూచించారు.గణేష్ నవరాత్రుల ఉత్సవాలకు కూసుమంచి మండల పరిధిలోని జీళ్ళచేర్వు గ్రామంలో ఘనంగా ముగింపు పలికారు. పోయిరా బొజ్జ గణపయ్య వచ్చేయాడాది మళ్ళీ రావయ్య అంటూ భక్తులు గణనాధుడికి వీడ్కోలు పలికారు. కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్,ఖమ్మం,సూర్యాపేట,నేలకొండపల్లి పలు ప్రాంతాలలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహాలు సుమారు జీలచెరువు గ్రామంలో ఊర చెరువులో 100 విగ్రహాలు భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. ఉదయం నుంచి జీళ్ళచేర్వు గ్రామంలో ప్రధాన రహదారులు గణనాధుల శోభాయాత్రతో సందడిగా మారాయి.

### » భారీ బందోబస్తు. కూసుమంచి ఎస్ఐ నాగరాజు

నిమజ్జనోత్సవ ప్రశాంతంగా జరిగేలా కూసుమంచి ఎస్ఐ నాగరాజు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రధాన నిమజ్జనం ప్రాంతాలు రద్దీ ఉన్న ప్రధాన రహదారులు వద్ద అదనపు సిబ్బందిని మోహరించారు. పోలీసుల నిరంతరం పర్యవేక్షించారు. నిమజ్జన ప్రాంతాల్లో భక్తులు భద్రతకు ప్రాధాన్యత ఇచ్చారు.

### » గంగమ్మ చెంతకు గణేశ్వరుడు

పాలేరు నియోజకవర్గంలోనే కూసుమంచి మండల పరిధిలోని జీళ్ళచేర్వు గ్రామంలో ఊర చెరువులో భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. పూజలు, హారతులు, అనంతరం విగ్రహాలను జలాశయంలో తరలించి నిమజ్జనం చేశారు. పోయిరా బొజ్జ గణపయ్య మళ్ళీ రావయ్య అంటూ భక్తులు నినాదించడంతో నిమజ్జన ప్రాంతం భక్తి సార వంశంలో మునిగిపోయారు.

### » భక్తి ఉత్సాహం మధ్య ముగింపు

కొన్ని రోజులుగా పాలేరు నియోజకవర్గం లోని పలు ప్రాంతాలలో సందడి చేసిన గణేష్ ఉత్సవాలు కూసుమంచి మండల పరిధిలోని జీళ్ళచేర్వు గ్రామంలో ఊర చెరువులో నిమజ్జనంలో ముగిశాయి. భక్తులు గణేశ మండపాల నిర్వహకులు ఉత్సాహంగా పాల్గొని గణనాథుడికి వీడ్కోలు పలికారు. జీళ్ళచేర్వు గ్రామంలో గణనాథుడికి నిమజ్జనంతో గ్రామంలో పండుగ సందడి ముగిసిన వచ్చే ఏడాది మళ్లీ రావయ్యా అంటూ భక్తులు నినాదాలు మార్మోగాయి ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి అయితగాని



వెంకటరమణ, పాలక మండల సభ్యులు,ఆర్ ఐ రాము, కరెంట్ ఏడి వెంకట్, ఇరిగేషన్ డి ఈ చిట్టిబాబు, కరెంట్ ఏఈ ఖదీర్, ఇరిగేషన్ ఏఈలు శేఖర్, శ్రీను, నవీన్, పోలీస్ అధికారులు శాంసంన్,వెంకటేశ్వర్లు,రమేష్ , వివిధ గ్రామపంచాయతీ కార్యదర్శులు రాజేష్, రవికుమార్, వెంకటేశ్వర్లు, ఉపేందర్, జ్యోతి, ప్రసాద్, మహేష్‌రెడ్డి, రాజశేఖర్, రఫీ, ప్రసన్న, సతీష్, తిరుపతిరావు, ఉపేందర్, హరీష్, శ్రీను, అశోక్ ,నీరజ, జ్యోతి ,రాహుల్, చంటి మధు, కోటేశ్వరమ్మ, అరుణ ,భాగ్యలక్ష్మి ,రమేష్,రాంబాబు, గ్రామ పాలన అధికారులు శ్రీనివాస రావు, వస్త్రమ్ , వీరబాబు, బాలాజీ, ఉపేందర్, తెలగమల్ల శ్రీనివాస్, కరెంట్ డిపార్ట్మెంట్ అధికారులు కమలాకర్, సురేష్, వెంకట్, వీరన్న, బాలాజీ, గోపి, శ్యామ్ , నరసింహారావు, వీరబాబు మధు, వినయ్ , ఫైర్ స్టేషన్ సిబ్బంది ఎస్..ఫ్. ఓ. నాగేశ్వర రావు, ఎల్ ఎఫ్ పాయోజుద్దీన్, ఫైర్ మాన్ ముజల్ ఉద్దీన్, డ్రైవర్లు రాంబాబు, సుధీర్ రెడ్డి, ఫైర్ మాన్, వర్ధన్, ఫైర్ ఆఫీసర్ సతీష్ కుమార్, హోంగార్డులు మోహన్ రావు, సైదులు, వైద్య సిబ్బంది, పాలేరు మత్స్యకారుల సంఘం అధ్యక్షులు ఉపేందర్,వైద్య అధికారులు ఎం.ఎల్. హెచ్. పి. ఏ. శిరీష ,ఏ. ఆశ, కే అపర్ణ, కే. స్వప్న ,జి తిరుపతి, సిహెచ్. మనోజ్ కుమార్, ఏ. ఎన్. ఎం. లు సిహెచ్ సరళాదేవి, సిహెచ్, మంగమ్మ, ఎం శ్రీలత, హేమావతి, సిహెచ్ ఉపేంద్ర, టి. రాణి, బి కృష్ణవేణి, ఆశా వర్కర్లు విజయ, మరియమ్మ, ప్రమీల, రాధిక, విజయ, కీర్తి , వివిధ గ్రామాల గ్రామ పంచాయతీ సిబ్బంది, మత్స్యకారులు, గజీతగాళ్లు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు జలాశయానికి పోటెత్తిన వరద

- ఏ క్షణనైనా అలుగుపడే అవకాశం
- దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- తహసీల్దార్ డి. సైదులు సూచన



**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి** వరంగల్, మహబూ బాబాద్ జిల్లాలతో పాటు ఎగువ ప్రాంతంలోకురిసిన భారీ వర్షాలకు పాలేరు జలాశయంకు వరద పోటేతుందని తహసీల్దార్ డి. సైదులు తెలిపారు. ప్రస్తుతం పాలేరు నీటి మట్టం 23 అడుగులకు చేరువులో ఉందని.. ఈ భారీ వరదతో పూర్తిస్థాయిలో జలాశయం నిండి అలుగుబడే అవకాశం ఉన్నందున దిగువ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాత్రివేళ సమయం కావడంతో కలవట్లు, బ్రిడ్జిలు తెగే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమ త్తంగా ఉండాలని తహసీల్దార్ ప్రజలను హెచ్చరించారు. అలాగే ఇరిగేషన్ శాఖ అధికారులు ఎడమ కాలువ, పాత కాలువ ఔట్ ఫాల్స్ కు నీటిని విడుదల చేసి అవకాశాలు ఉంటాయని తెలిపారు. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## వర్షపు నీటి సమస్యకు తక్షణ పరిష్కారం

- జిలుగుమాడులో బుర్రలు ఏర్పాటు చేయించిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత



**మధిర ప్రజా జ్యోతి** గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో జిలుగుమాడు గ్రామంలో వర్షపు నీరు వెళ్లేందుకు మార్గం లేక ఇళ్లలోకి చేరుతున్న విషయాన్ని ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు,ఒకటో వార్డు కౌన్సిలర్ దోర్నాల శిరీష–వెంకట రవి మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం దృష్టికి తీసుకెళ్లాగా. వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత జేసీబీ సహకారంతో ప్రత్యేక చొరవ తీసుకుని అవసరమైన చోట బుర్రలు ఏర్పాటు చేయించి, వర్షపు నీరు సులభంగా వెళ్లేలా చర్యలు చేపట్టారు. సమస్యను వెంటనే పరిష్కరించిన చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం కి, కౌన్సిలర్లు యన్నం కోటేశ్వరరావు కి, దోర్నాల శిరీష–వెంకట రవి, ల కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# పీఎం కుసుమ్-2 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ గ్రిడ్‌కు అనుసంధానం





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** పీఎం కుసుమ్ పథకం కింద ఏర్పాటు చేసిన 2 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్‌ను 33/11కేవీ వెంకటాపురం సబ్‌స్టేషన్‌కు గురువారం అనుసంధానం చేశారు ఎర్రుపాలెం మండలం వెంకటాపురం సబ్స్టేషన్ పరిధిలో గతంలో అనుసంధానం చేసిన ఒక మెగా వాట్ సౌర విద్యుత్తు తో పాటు మరొక రెండు మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ (మొత్తం మూడు మెగావాట్లు) ఈరోజు గ్రిడ్‌కు విజయవంతంగా అనుసంధానం (సింక్రనైజేషన్) చేశామని సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసా చారి తెలిపారు . ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ సౌర విద్యుత్ వ్యవస్థ ద్వారా సౌరశక్తిని వినియోగించుకోవడంతో పాటు పర్యావరణహిత విద్యుత్ ఉత్పత్తికి ప్రోత్సాహం లభించనుంది. సౌర విద్యుత్ ఉత్పత్తి ద్వారా సంస్థకు అదనపు విద్యుత్ లభ్యత పెరిగి, స్థానికంగా విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. రైతులకు 25 సంవత్సరాల పాటు స్థిరమైన ఆదాయం లభించనున్నది. ఇప్పటి వరకు పి ఎం కుసుం పథకం కింద ఐదు ప్లాంట్ల ద్వారా 11 మెగా వాట్స్ సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను గ్రిడ్ కు అనుసంధానం చేయడం జరిగింది.. జిల్లా వ్యాప్తంగా 55 సౌర విద్యుత్తు ప్లాంట్లకు 93.5 మెగావాట్స్ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళిక చేయగా, మిగతా ప్లాంట్స్ పనులు పురోగతిలో ఉన్నవి. ఇవి రెండు లేదా మూడు నెలల్లో అందుబాటులోకి రానున్నాయి. ఇవే కాకుండా జిల్లా వ్యాప్తంగా విద్యుత్ సబ్స్టేషన్ల దగ్గర్లో ఉన్న ప్రభుత్వ భూములు సేకరించి సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటుకు జిల్లా విద్యుత్ శాఖ సన్నాహాలు చేస్తుంది. ఇప్పటికే తిరుమలాయపాలెం, పెద్దగోపతి , తల్లాడ సబ్ స్టేషన్ లో సంస్థ స్వయంగా ఒక్కో మెగావాట్ విద్యుత్ ప్లాంట్ల పనులు చేపట్టినది పీఎం కుసుమ్ పథకం ద్వారా పునరుత్పాదక ఇంధనాన్ని ప్రోత్సహిస్తూ, సుస్థిర విద్యుత్ ఉత్పత్తి దిశగా టీజీఎన్‌పీడీసీఎల్ వేగంగా అడుగులు వేస్తుందనీ పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మధిర డివిజన్ డిఈ బండి శ్రీనివాసరావు, డిఈ ఎంఆర్టి కిరణ్ చక్రవర్తి, హెచ్ టి ఏడిఈ రామకృష్ణ, కన్స్ట్రక్షన్ ఏడీఈ రామకృష్ణ, మధిర సబ్ డివిజన్ ఏడిఈ ఎం. అనురాధ, ఎర్రుపాలెం సెక్షన్ ఏఈ జి. అనుష, ఏఈ సతీష్ తదితర విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ వ్యక్తిత్వ వికాస నిపుణులుగా అవార్డు అందుకున్న లెక్చరర్ రామారావు



**ఎర్రుపాలెం, ప్రజా జ్యోతి** వరంగల్ లోని కాకతీయ యూనివర్సిటీ సిల్వర్ జూ బ్లీ సందర్భంగా 25 సంవత్సరాలు గా ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ కి వ్యక్తిత్వ శిక్షణ, నిర్వహణకు కృషి చేసిన బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫిజిక్స్ లెక్చరర్ గడ్డమడుగు రామారావు కు ఉత్తమ వ్యక్తిత్వ వికాస నిపుణుడి గా జ్ఞాపికతో పాటు సర్టిఫికెట్ ను కాకతీయ వైస్ ఛాన్స్లర్ ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి కె రవికుమార్, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ రవి, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్, యన్నం పిచ్చిరెడ్డి, సర్పంచ్ బలుసుపాటి జయరాజు, పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు యన్నం సత్యనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ నీలం రవికుమార్, గ్రామ పెద్దలు బొగ్గులు వీరారెడ్డి, వేమిరెడ్డి వెంకట రెడ్డి, వేమిరెడ్డి రామిరెడ్డి, శీలం నరేందర్ రెడ్డి, పెద్దమళ్ళ మోహన్ రావు, మాజీ కృష్ణారెడ్డి, సహసర అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## ఆళ్లపాడు గండి వాగు నుంచి భారీగా వర్షపునీరు

- ఆళ్లపాడు - నారాయణపురం రోడ్డు బంద్
- వర్షపు నీటిలో మునిగిపోయిన చెరువు బజారు
- బీటీ రోడ్డు నిర్మాణంతో అవస్థలు
- అవస్థలు పడుతున్న ఆళ్లపాడు గ్రామస్తులు
- ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టిన సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు



**బోనకల్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** మండలంలో రెండు రోజులగా కురుస్తున్న అకాల వర్షాలకు ఆళ్లపాడు గ్రామ ప్రజలు అవస్థలు. ఈ అకాల వర్షం ప్రభావంతో ఆళ్లపాడు నారాయణపురం రోడ్డు మధ్యలో గల గండి వాగు నుంచి భారీగా వర్షపునీరు ప్రవహిస్తుంది. దీంతో ఎటువంటి ప్రమాదం తలెత్తకుండా ఆళ్లపాడు సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. ఆ రోడ్డును పూర్తిగా గ్రామపంచాయతీ ట్రాక్టర్ తో మూసివేశారు. గండి వాగు వర్షపు నీటి ప్రభావం సాయంత్రానికి మరింత పెరిగింది. దీంతో ఆ రోడ్డుపై పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. ఇది ఎలా ఉండగా బీటీ రోడ్డు నిర్మాణంతో చెరువు బజార్ ఇల్లు వర్షపు నీటిలో మునిగిపోయాయి. దీంతో గ్రామస్తులు ఇళ్లల్లో చేరిన వర్షపు నీటిని బయటకు పంపించేందుకు గురువారం ఉదయం నుంచి అష్ట కష్టాలు పడ్డారు. ఇళ్లల్లో ఉన్న వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు కొంత భాగం బీటీ రోడ్డుకు గండి కొట్టారు. దీంతో ఇళ్లల్లో ఉన్న వర్షపునీరు చెరువులోకి వెళ్ళిపోయాయి. భవిష్యత్తులో కూడా ఇటువంటి సమస్య ఏర్పడకుండా చెరువు బజారు నుంచి వర్షపునీరు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి బండి నాగేశ్వరరావు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పారా వెంకట మోహన్ రావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముష్టికుంట బీసీ కాలనీ లో నిలిచిన వర్షపునీరు

- జెసిబి సహాయంతో వర్షపు నీటిని బయటకు పంపేందుకు చర్యలు చేపట్టిన సర్పంచ్ పిల్లలు మర్రి నాగేశ్వరరావు




**బోనకల్, సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామ బీసీ కాలనీలో వర్షపనీరు చేరింది. దీంతో స్థానికులు రెండు రోజులుగా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వెంటనే స్థానికులు గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావుకు సమాచారం అందించారు. వెంటనే సర్పంచ్ పిల్లలు మర్రి నాగేశ్వరరావు స్పందించి జెసిబి ద్వారా ఇళ్లల్లో ,వీధులలో చేరిన వర్షపు నీటిని బయటకు పంపించేందుకు చర్యలు చేపట్టారు. గతంలో కూడా వర్షపునీరు బీసీ కాలనీని ముంచిందన్నారు. మరలా ఇదే పరిస్థితి ఏర్పడిందనీ స్థానికులు తెలిపారు. చిన్నపాటి వర్షానికి బీసీ కాలనీ మునిగిపోతుందని స్థానికులు ఆందోళన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులోనైనా పూర్తిస్థాయి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని స్థానికుల ముక్తకంఠంతో కోరుతున్నారు.

## రైతులు ఫార్మర్ రిజిష్టర్ చేయించకుంటే అన్ని బంద్...!

- ఈ నెల 31 తో ముగుస్తున్న గడువు...సద్వినియోగం చేసుకోవాలి.
- జిల్లాలో 532.4.యం.యం. వర్షం కురిసింది.
- 378 గ్రామాలలో డిజిటల్ సర్వే శర వేగంగా సాగుతుంది.
- 5.40 లక్షల ఎకరాలలో సీజన్ లో సాగు చేశారు.
- జిల్లా వ్యవసాయాధికారి దనసరి పుల్లయ్య.



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి :** రైతులు ఫార్మర్ రిజిష్టర్ చేయించకపోతే అన్ని బంద్ చేయనున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి దనసరి పుల్లయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక లో ఫార్మసీ రిజిస్ట్రేషన్ ను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు... రైతులకు . పంట కొనుగోలు తో పాటు, ఎరువుల విక్రయాలు ఇతరత్రా సేవలకు వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. జిల్లా లో 77.862. మంది రైతులకు గాను. ఇంకా 76 వేల మంది రైతులు రిజిస్ట్రేషన్చేయించుకోలేదన్నారు. వీరికి సమస్యలు తలెత్తుకుండా వెంటనే చేయించాలన్నారు. ఈ నెల 30 లోపు చేయించకపోతే వారికి రాయితీలు రావని తెలిపారు. రైతాంగం కు 761.6 యం.యం. వర్షపు శాతం అవసరం కాగా..ఇప్పటి వరకు 532.4 యం.యం. శాతం కురిసిందన్నారు. ఇంకా రెండు రోజులు ఇలా వర్షాలు కురిస్తే...మిగిలిన 30 శాతం తో జిల్లా కు నీరు సరిపోతుందన్నారు. 18 మండలాలలో నీటి శాతం తక్కువగా ఉందన్నారు. కల్లూరు, కామేపల్లి, తల్లాడ మండలాలలో సాధారణ స్థితికి చేరిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 378గ్రామాలలో డిజిటల్ సర్వే 50 శాతం వరకు పూర్తి చేశామని...మరో 15 రోజులలో సర్వే ను పూర్తి చేస్తామన్నారు. సర్వే విషయం పై రైతులకు మెస్సెజ్ వస్తుందన్నారు. తప్పులు ఉంటే 72 గంటలలో సరిదిద్దుతారని పేర్కొన్నారు. జిల్లా లో 2,30,397 ఎకరాలలో వరి, 2, 35,637 ఎకరాలలో పత్తి, 30,169 ఎకరాలలో పెసర, 682 ఎకరాలలో కందులు, 333 ఎకరాలలో మినుములు, 1246 ఎకరాలలో చెరుకు ఇతరత్రా పంటలు కలిపి మొత్తం 5.40 లక్షల ఎకరాలలో పంటలు సాగులో ఉన్నట్లు తెలిపారు. ఈ వర్షాలు వలన అన్ని పంటలు సేఫ్ గా ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో గత ఏడాది కంటే యూరియాను అధికంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. గతేడాది 32.405 యం.టీ. లు వినియోగిస్తే... ఈ సీజన్ ఇప్పటి వరకు 39,618 యం.టీ. లను రైతులు అందించినట్లు తెలిపారు. యూరియా కు డోకాలేదన్నారు. వర్షాల పట్ల రైతులు 'అప్రమతంగా ఉండాలని సూచించారు. పొలాలలో నీరు నిల్వ లేకుండాతొలిగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విలేకర్ల సమావేశంలో మండల వ్యవసాయాధికారి యం.రాధ ఉన్నారు.

## గెజిటెడ్ ఆఫీసర్స్ తో చేయుత పై విచారణ



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి :** మండలం లోని వివిధ గ్రామాలలో చేయుత లబ్ధికి దరఖాస్తులను గెజిటెడ్ అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టారు. మండలం లోని మంగాపురంతండా లో బుధవారం మండల విద్యాశాఖాధికారి బీ,చలపతిరావు విచారణ చేపట్టారు. ఆర్థిక పరిస్థితి, భూమి వాహానాలు తదితర అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారు. పరిశీలన విచారణ వివరాలను ప్రత్యేక యాప్లో నమోదు చేసి కలెక్టర్ లాగిన్ కు పంపిస్తారు. కొత్తకొత్తూరు లో డిప్యూటీ తహశీల్దార్ కనకం నరసింహారావు, ముజ్జుగూడెం లో ఎంపీడీఓ యం.యర్రయ్య, కట్టుకాచారం లో తహశీల్దార్ రాంప్రసాద్ లు క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టారు. ఆన్లైన్లో ఫించన్ కోసం దరఖాస్తు లకు ప్రత్యేక సాఫ్ట్వేర్ లో అనుసంధానం చేస్తున్నారు. రిమార్కు కాలమ్ లో అభ్యంతరాలను 'పరిశీలించి వారికి ఫించన్ పొందేందుకు అర్హత ఉందా?.. లేదా అన్న విషయం తెలుసుకుంటున్నారు.

# అన్నదానంకు వెళ్లి..అనంతలోకాలకు

- డ్రైయినేజీలో పడి..మృతి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి:** వినాయక మండపం వద్ద అన్నదానం కు వెళ్లి...అనంతలోకానికి వెళ్లాడు...స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని శంకరగిరితండా గ్రామానికి చెందిన తేజావత్ బాలా (60) అనే వృద్ధుడు బుధవారం రాత్రి గ్రామంలో వినాయక మండపం వద్ద అన్నదానం జరుగుతుండుగా...భోజనం చేసి తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో ప్రమాదవశాత్తు మురుగు కాల్వలో పడ్డాడు. గురువారం తెల్లవారు జామున డ్రైయినేజీలో విగతజీవిగా పడి ఉన్నాడు. చీకట్లో వర్షం కారణంగా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు గమనించకపోవటంతో డ్రైయినేజీలో పడి మృతి చెందినట్లు స్థానికులు పేర్కొంటున్నారు.

# వర్షంతో అవస్థలు..!

- శిధిల వ్యవస్థలో ఇల్లు ఇంటి పైకప్పు కూలి బిక్కుబెక్కుమంటు





**నేలకొండపల్లి, సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి:** మండలం లోని వివిధ గ్రామాలలో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వలన ప్రజలు అవస్థలు పడ్డారు. గురువారం కురిసిన వర్షం కు మంగాపురంతండా లో భూక్యా శివాజీ కి చెందిన ఇల్లు శిధిలావస్థలో ఉండటంతో పై కప్పు కూలింది. దీంతో ఇంటిలో ఉన్న సామాన్లు తడిసి ముద్దైయ్యాయి. దీంతో ఆ కుటుంబం బిక్కు బిక్కు మంటూ కాలం వెళ్లదీస్తున్నాయి. మండలం లోని నాచేపల్లి-మంగాపురం గ్రామాల మధ్య రహదారి పై చెట్టు విరిగి పడటంతో రాకపోకలకు అంతరాయం కలగకుండా తక్షణమే చర్యలు చేపట్టారు. వివిధ గ్రామాలలో వర్షాలకు ప్రజలకు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు స్థానిక పంచాయతీ అధికారులను ఆదేశించారు. నాచేపల్లి రహదారి లో నిలిచిన రాకపోకల పై మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల 'సీతారాములు అప్రమతం చేశారు. చెట్లు తొలిగింపు పనులను పరిశీలించారు. మండలం లోని పలు కార్యాలయాలు, రహదారులు వర్షంకు తడిసి చిత్తడిగా మారాయి. చెరువుమాధారం చెరువు అలుగు పోసేందుకు చేరువలో ఉంది.

# ఖమ్మం జిల్లాలో 11 ఆహార భద్రతా కేసుల పరిష్కారం రూ 2.90 లక్షల జరిమానా

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లాలో ఆహార భద్రతా ప్రమాణాల అమలులో భాగంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ సమక్షంలో, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సి. హెచ్. లోకేష్ ఆధ్వర్యంలో నమోదైన 11 కేసులను పరిష్కరించి, సంబంధిత ఆహార వ్యాపార సంస్థలపై మొత్తం రూ 2,90,000 జరిమానా విధించారు. జరిమానా విధించిన ముఖ్యమైన సంస్థలు: రమేష్ ధాబా రూ 1,00,000 హవేలీ రూ 75,000 రిలయన్స్ రిటైల్ రూ 50,000 డిలైట్ మండీ రూ 20,000 జాజూ రూ 20,000 ఇతర కేసులు మిగిలిన జరిమానా ఆహార వ్యాపార సంస్థలు పరిశుభ్రత, నాణ్యత, ఆహార భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు.ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలకు సురక్షితమైన,నాణ్యమైన ఆహారం అందేలా ఖమ్మం జిల్లా ఆహార భద్రతా శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు,నమూనాల సేకరణ,అమలు చర్య లు నిరంతరం కొనసాగుతాయని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శ్రీ సి.హెచ్. లోకేష్ తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగి కేంద్రీకృత నిర్ధారణ సేవలు

- పాథాలజీ విభాగం ద్వారా వేలాది మందికి సకాలంలో వైద్య నిర్ధారణ
- కేన్సర్ స్క్రీనింగ్ నుంచి హీమోగ్లోబిన్ సంబంధిత వ్యాధుల గుర్తింపు వరకు విస్తృత సేవలు







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ నిరంతర పర్యవేక్షణ, డిప్యూటీ సీఎం, జిల్లాకు చెందిన మంత్రులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఫాలోఅప్‌తో ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగి కేంద్రీకృత వైద్య సేవలు విస్తరిస్తున్నాయి. ఇందులో భాగంగా ఆసుపత్రిలోని పాథాలజీ విభాగం రోగులకు సకాలంలో, ఖచ్చితమైన నిర్ధారణ అందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. సైటోపాథాల జీ, హిస్టోపాథాలజీ,హీమటాలజీ,క్లినికల్ పాథాలజీ, బాడీ ఫ్లూయిడ్ సైటాలజీ తదితర విభాగాల్లో అందుతున్న పరీక్షల ద్వారా వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం, సరైన చికిత్సా విధానాన్ని నిర్ణయించడం, అవసరమైనప్పుడు ప్రత్యేక వైద్య కేంద్రాలకు రిఫర్ చేయడం, తదుపరి ఫాలోఅప్‌ను కొనసాగించడం సాధ్యమవుతున్నది.

**2026లో 1.78 లక్షలకు పైగా నిర్ధారణ సేవలు:**

ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఖమ్మంలోని పాథాలజీ విభాగం 2026 సంవత్సరంలో ఇప్పటి వరకు పెద్ద సంఖ్యలో నిర్ధారణ పరీక్షలను నిర్వహించింది.

**హీమటాలజీ సేవలు:**

హీమటాలజీ విభాగం ద్వారా రక్త సంబంధిత వ్యాధుల నిర్ధారణకు అవసరమైన వివిధ పరీక్షలు నిర్వహిస్తున్నారు. సిబిపి 65 వేల 964, హెచ్.బి. 65 వేల 964, బి.టి. 8 వేల 100, సిటి. 8 వేల 100, బ్లడ్ గ్రూపింగ్ 12 వేల 400, మొత్తం లక్ష 60 వేల 528 పరీక్షలు నిర్వహించడం జరిగింది. రక్తహీనత, రక్త సంబంధిత ఇతర సమస్యల గుర్తింపుతో పాటు రోగుల చికిత్సకు అవసరమైన ప్రాథమిక సమాచారాన్ని ఈ పరీక్షలు అందిస్తున్నాయి.

**క్లినికల్ పాథాలజీ సేవలు:**

బాడీ ఫ్లూయిడ్స్, మూత్రం తదితర నమూనాల ఆధారంగా వ్యాధులను గుర్తించేందుకు క్లినికల్ పాథాలజీ విభాగం సేవలు అందిస్తున్నది. బాడీ ఫ్లూయిడ్ సెల్ కౌంట్ 15 వేల 200, సిమెన్ అనాలసిస్ 7, సియుఈ పరీక్షలు 180, మొత్తం 15 వేల 306 చేయడం జరిగింది.

**కేన్సర్ ముందస్తు గుర్తింపులో సైటాలజీ సేవలు:**

కేన్సర్, ఇతర వ్యాధులను ప్రారంభ దశలో గుర్తించడంలో సైటోపాథాలజీ విభాగం కీలకంగా పనిచేస్తున్నది. ఎఫ్ఎన్ఏసి 901, పాప్ స్మియర్ 902, ఫ్లూయిడ్ సైటలజి 210, మొత్తం 2013 పరీక్షలు చేయడం జరిగింది. శరీరంలోని వివిధ ప్రాంతాల్లో కనిపించే గడ్డలను మూల్యాంకనం చేసేందుకు ఎఫ్ఎన్ఏసి పరీక్ష విస్తృతంగా ఉపయోగపడుతోంది. గడ్డలను గుర్తించడంలో ఇది సహాయపడుతుంది అని,ముఖ్యంగా రొమ్ము గడ్డలు, లింఫ్ నోడ్స్ , తదితర ప్రాంతాల్లో వ్యాధి స్వభావాన్ని అంచనా వేయడానికి ఈ పరీక్ష ఉపయోగకరంగా ఉంటుంది. గర్భాశయ ముఖద్వార కేన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించేందుకు పాప్ స్మియర్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. సర్వికల్ కణాల్లో అసాధారణ మార్పులను గుర్తించడం ద్వారా తదుపరి వైద్య మూల్యాంకనం, అవసరమైన చికిత్సకు మార్గదర్శకత్వం లభిస్తుంది. అదేవిధంగా ప్లూరల్ ఫ్లూయిడ్ వంటి శరీర ద్రవాల సైటాలజీ పరీక్షల ద్వారా ఇన్‌ఫ్లమేటరీ,ఇన్ఫెక్షన్, మాలిగ్నెంట్ ప్రక్రియలను గుర్తించేందుకు సహకరిస్తోంది. అవసరమైన క్లినికల్ పరిస్థితుల్లో బిఏఎల్ నమూనాలను కూడా పరిశీలిస్తున్నారు.

**హిస్టోపాథాలజీ ద్వారా కణజాల ఆధారిత నిర్ధారణ:**

బయాప్సీ – 550 పరీక్షలను నిర్వహించారు.వివిధ క్లినికల్, శస్త్రచికిత్స విభాగాల నుంచి వచ్చే బయాప్సీ, శస్త్రచికిత్స నమూనాలను హిస్టోపాథాలజీ విభాగం సూక్ష్మదర్శిని ద్వారా పరిశీలించి ఖచ్చితమైన కణజాల ఆధారిత నిర్ధారణను అందిస్తోంది. సర్వికల్ బయాప్సీల ద్వారా CIN-2, CIN-3 వంటి అధిక స్థాయి గాయాలను గుర్తించడం, ఇన్వేసివ్ కేన్సర్ ఉన్నదీ లేనిదీ నిర్ధారించడం సాధ్యమవుతోంది. అవసరమైన రోగులను ప్రత్యేక కేన్సర్ వైద్య సేవల కోసం తగిన కేంద్రాలకు రిఫర్ చేస్తున్నారు.అదేవిధంగా అసాధారణ గర్భాశయ రక్తస్రావం వంటి పరిస్థితుల్లో ఎండోమెట్రియల్ బయాప్సీలను పరిశీలించి హైపర్‌ప్లాసియా, అటిపికల్ మార్పులు, ఎండోమెట్రియల్ కేన్సర్ వంటి పరిస్థితులను గుర్తించేందుకు సహాయపడుతున్నారు. చ ర్మం, మ ృదుక ణ జాల గాయాలకు సంబంధించిన పంచ్, ఎక్సిషన్ బయాప్సీలను కూడా పరిశీలిస్తూ ఇన్‌ఫ్లమేటరీ,ఇన్ఫెక్షనల్, సోమ్య, మాలిగ్నెంట్ గాయాలను వేరు చేసి నిర్ధారణకు సహకరిస్తున్నారు.పిల్లలు, యువతలో హీమోగ్లోబిన్ సంబంధిత వ్యాధుల గుర్తింపు పెరిఫరల్ బ్లడ్ స్మియర్ పరీక్ష ద్వారా ఎర్ర రక్త కణాలు, తెల్ల రక్త కణాలు, ప్లేటెట్ల ఆకృతి, సంఖ్యలోని అసాధారణతలను గుర్తించేందుకు అవకాశం ఉంటుంది. ప్రత్యేకించి పిల్లలు, యువతలో థలసేమియా, సికిల్ సెల్ వ్యాధి వంటి వంశపారంపర్య హీమోగ్లోబినోపతీలను అనుమానించి నప్పుడు తదుపరి హీమోగ్లోబిన్ విశ్లేషణకు మార్గం సుగమమవుతోంది.అవసరమైన సందర్భాల్లో హెచ్ పి ఎల్ సి వంటి ప్రత్యేక పరీక్షల ద్వారా మరింత మూల్యాంకనం చేయడంతో సకాలంలో నిర్ధారణ, కౌన్సెలింగ్, ఫాలోఅప్ నిర్వహణకు అవకాశం కలుగుతోంది.నిర్ధారణ నుంచి చికిత్స వరకు సమగ్ర రోగి సంరక్షణ పాథాలజీ విభాగం అందిస్తున్న సేవలు కేవలం పరీక్షలు, నివేదికలకే పరిమితం కాకుండా రోగి చికిత్సా ప్రక్రియలో కీలక భాగంగా పనిచేస్తున్నాయి. పరీక్షల ఫలితాల ఆధారంగా వైద్యులు సకాలంలో చికిత్సా నిర్ణయాలు తీసుకోవడం, అవసరమై నప్పుడు ఇతర విభాగాలకు రిఫర్ చేయడం, ప్రత్యేక వైద్య సేవలు అందించడం, రోగుల ఫాలోఅప్‌ను కొనసాగించడం సాధ్యమవుతోంది.కేన్సర్ అనుమానిత కేసుల్లో అవసరమైన తదుపరి హిస్టోపాథాలజీ పరీక్షలు, గైనకాలజీ సంబంధిత కేసుల్లో సర్వికల్ బయాప్సీలు, రక్త సంబంధిత వ్యాధుల్లో హీమటాలజీ పరీక్షలు వంటి సేవలన్నీ ఒకే ప్రభుత్వ వైద్య వ్యవస్థలో అందుబాటులో ఉండటం రోగులకు ఎంతో ఉపయోగకరంగా మారింది. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ప్రభుత్వ వైద్య సేవల నాణ్యతను నిరంతరం సమీక్షిస్తూ, అవసరమైన సౌకర్యాలు, పరీక్షలు, సిబ్బంది సమన్వయం, రోగులకు సకాలంలో సేవలు అందేలా చర్యలు చేపడుతున్నారు.డిప్యూటీ సిఎం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లాకు చెందిన మంత్రులు జిల్లా ప్రభుత్వ వైద్య సేవల బలోపేతంపై నిరంతరం ఫాలోఅప్ చేస్తూ అవసరమైన అంశాలపై దిశానిర్దేశం చేస్తున్నారు. దీంతో ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల,ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని పాథాలజీ విభాగం స్క్రీనింగ్, ప్రారంభ దశలో వ్యాధుల గుర్తింపు, ఖచ్చితమైన నిర్ధారణ, చికిత్సా ప్రణాళిక,రిఫరల్,ఫాలోఅప్ వంటి అన్ని దశల్లో రోగి కేంద్రీకృత సేవలను అందిస్తూ ప్రభుత్వ వైద్య వ్యవస్థలో కీలక విభాగంగా నిలుస్తోంది.

# కేజీబీవీ పాఠశాలలో నిలిచిన వర్షపు నీరు

- వర్షపు నీటిని బయటకు పంపేందుకు చర్యలు చేపట్టిన ఉప సర్పంచ్ బానోత్ కొండ, పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి




**బోనకల్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో వర్షపు నీరు నిలిచింది. వెంటనే పాఠశాల సిబ్బంది గ్రామ సర్పంచ్ బానోతి జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ, పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి లకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఉప సర్పంచ్ బానోతు కొండ గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ తో తనే స్వయంగా దగ్గరుండి తీయించే ప్రయత్నం చేశారు. ఆ తరువాత జెసిబి సహాయంతో నిలిచి ఉన్న వర్షపు నీటిని బయటకు పంపించే విధంగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ బానోతు కొండ మాట్లాడుతూ... కేజీబీవీ పాఠశాలలో వర్షపు నీరు నిలవకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని, పిల్లలకు , పాఠశాల సిబ్బందికి వర్షపు నీరు నిలవకుండా, ఇబ్బంది కలగకుండా చూస్తానన్నారు. నిలిచి ఉన్న వర్షపు నీటిని వెంటనే స్పందించి తొలగించినందుకు ఉప సర్పంచ్ బానోత్ కొండ, పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి లను కేజీబీవీ పాఠశాల సిబ్బంది అభినందించారు. జరపల శివకృష్ణ, పంచాయతీ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఇ యు ఖమ్మం రీజియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా సీపీఐ గిరి ప్రసాద్ భవన్ కార్యాలయంలో ఇ యు ఖమ్మం రీజియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రీజియన్ కార్యదర్శి పిల్లి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాబోయే గుర్తింపు సంఘ ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణ, ప్రచార కార్యక్రమాల నిర్వహణ,ప్రతి డిపోలో కార్యకర్తల సమన్వయం, కార్మికులను కలిసి ఇ యు విధానాలను వివరించడం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.ప్రతి డిపోలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ కార్మికుల సమస్యలను తెలుసుకోవాలని, కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఇ యు చేపట్టిన పోరాటాలు, సాధించిన విజయాలు మరియు నిర్వహించిన కార్యక్రమాలను విస్తృతంగా కార్మికులకు వివరించాలని నా




యకులు సూచించారు.అదేవిధంగా ఎన్నికల ప్రచారంలో వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉంటూ,కార్మిక సమస్యలు,హక్కులు, సంక్షేమం,యూనియన్ విధానాలపై నిర్మాణాత్మకంగా ప్రచారం నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఇ యు రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు మాట్లాడుతూ,రాష్ట్ర స్థాయి ఇ యు ఎన్ఎంయు మధ్య కుదిరిన పొత్తులో భాగంగా వరంగల్,ఖమ్మం జిల్లాలను ఎన్ఎంయు కు కేటాయించినట్లు, రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో ఇ యు పోటీ చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఇ యు ఎన్ఎంయు కలిసి గుర్తింపు సంఘాలుగా బలమైన స్థానం సాధించే విధంగా ఎన్నికల కార్యాచరణను కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో కూడా ఎన్ఎంయు గుర్తింపు సంఘంగా విజయం సాధించే దిశగా కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.గుర్తింపు సంఘ ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఖమ్మం రీజియన్ పరిధిలోని అన్ని డిపోల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ ఎన్నికల కార్యాచరణను ముందుకు తీసుకెళ్లాలని సమావేశం నిర్ణయించింది. రాష్ట్రస్థాయిలో ఎంప్లాయిస్ యూనియన్ బస్సు గుర్తుకు వరంగల్, ఖమ్మం రీజియన్లకుగాను ఎన్ఎంయు కు కాగడా గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో యూ ఇ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు, రాష్ట్ర కార్యదర్శి కె . భాస్కర్,ఎం ఆర్ సి రావు,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరుణకుమారి,సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు, అలాగే ఖమ్మం రీజియన్ పరిధిలోని అన్ని డిపోల అధ్యక్షులు, కార్యదర్శులు,ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముక్తార్ పాషా ఆశయాల సాధన కోసం పోరాడుదాం

- సిపిఐ (ఎం-ఎల్ )న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అశోక్



**కారేపల్లి, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి :** కామ్రేడ్ ముత్తర్ భాష ఆసియా సాధనాలు సాధించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అశోక్ అన్నారు. గురువారం ఆయన వర్ధంతి సందర్భంగా అశోక్ మాట్లాడుతూ కామ్రేడ్ ముక్తార్ పాషా 2020 సెప్టెంబర్ 24న కరోనా మహమ్మరీ బారిన పడి మరణించాడు. ఆ విప్లవ యోధుడు మరణించి ఆరు సంవత్సరాలు కావస్తుంది కామ్రేడ్ పాషా పీడిత ప్రజల విముక్తి కోసం సాగించిన పోరాటం, నిర్మించిన ప్రజా ఉద్యమం, నమ్మిన విప్లవ సిద్ధాంతాలు, ఆశయాలు మాత్రం మన మధ్యనే ఉన్నాయి. కామ్రేడ్ ముక్తార్ పాషా పార్టీ సిద్ధాంతం, క్రమశిక్షణకు కట్టుబడి జీవితాంతం పీడిత ప్రజల పక్షాన నిలిచిన ఆయన జీవితం నేటి తరానికి శృతిదాయకం . కామ్రేడ్ పాషా విప్లవ విద్యార్థి ఉద్యమం నుంచి కార్మిక ఉద్యమంలోకి వచ్చి, టైల్స్, రైస్ మిల్, సింగరేణి, హమాలీ, ఇటుక బట్టీ ,భవన నిర్మాణ తదితర రంగాల కార్మికులను సమీకరించారు. యాజమాన్యాల దోపిడి, దౌర్జన్యాల కు వ్యతిరేకంగా కార్మికుల హక్కుల కోసం పోరాడారు. గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమంలోనూ, ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం వరంగల్ ఏజెన్సీ ఉద్యమంలో నూ ముఖ్య భూమిక పోషించారు. అనేక నిర్బంధాలను ఎదుర్కొని పార్టీని బలోపేతం చేశాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి సనప సోమ య్య, మహబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి భానోత్ ఊఖ్లా, తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వైబోగుల శ్రీను, వంగూరి వెంకన్న, సాంబయ్య, పాష, ఎం శేఖర్,పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర నాయకులు భూక్య శివ నాయక్, సర్వయ్య, వెంకన్న, పాపారావు, లక్ష్మయ్య, కుంజ నరసక్క, సాయి రామ్,సక్రు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో స్పాట్ కౌన్సిలింగ్

- ప్రిన్సిపాల్ జి.హరికృష్ణ

**కారేపల్లి, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలో గల గాంధీ నగర్‌లోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలురు)లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు ఈ నెల 26న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.హరికృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లతో పాటు, జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో అందుబాటులో ఉన్న సీట్లను కూడా స్పాట్ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. 5 నుండి 9వ తరగతి వరకు ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్ష (CET)కు హాజరై ఉండాలని సూచించారు. పూర్తి వివరాల కొరకు కళాశాల వద్ద తెలుసుకోగలరని పేర్కొన్నారు.

## బహిరంగ సభ మహాసభలను విజయవంతం చేయండి... వై ప్రకాష్



**కారేపల్లి, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి:** రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ఈనెల 28న ఖమ్మంలో జరుగు భారీ బహిరంగ సభను, 29, 30తేదీలలో జరుగు మహాసభలను జయప్రదం చేయండని అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ అన్నారు.అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ నాలుగవ జాతీయ మహాసభలను, బహిరంగ సభను విజయవంతం చేయాలని గురువారం సింగరేణి మండలం కారేపల్లి,పేరుపల్లి, సూర్య తండ,మాదారం, మంగలి తండా, పోలంపల్లి,భాగ్యనగర్ గ్రామపంచాయతీ గ్రామాలలో ఆటోతో విస్తృతంగా ప్రచారం గ్రూప్ మీటింగులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వై. ప్రకాష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర రైతు ప్రజా వ్యతిరేక విధానాల మూలంగా దేశంలో ఉన్న రైతాంగం పరిస్థితి రోజురోజుకు దిగజారి నిత్యం ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి దిగజారిందని అనేక పోరాటాలతో సాధించుకున్న వన్ ఆఫ్ సెవెంటీ 2006 అటవీ హక్కుల చట్టం పీసా చట్టం 2013 భూ సేకరణ చట్టం ఫిఫ్త్ సిక్స్త్ షెడ్యూల్ అనేక ఆదివాసి గిరిజన గిరిజనేతర చట్టాలను హక్కులను లేకుండా చేయటానికి నేటి బిజెపి ప్రభుత్వం పూనుకున్నదని ఇప్పటికే దేశంలో ఉన్న అన్ని ప్రభుత్వ పరిశ్రమలతో పాటు దేశంలో ఉన్న అన్ని రకాల భూములను 2022 నూతన అటవీ హక్కుల సంరక్షణ నియమావళి పేరుతో నూతన ఆర్థిక నియమావళి స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాల పేరుతో ప్రైవేటు పరిశ్రమలకు ఆదాని, అంబానీలకు అంటగట్ట చూస్తున్నాడని వీటికి వ్యతిరేకంగా దేశంలో ఉన్న రైతాంగం ఐక్యం కావాలని గతంలో సాధించుకున్న చట్టాలను హక్కులను రక్షించుకొనుటకై ఈనెల 28న ఖమ్మంలో జరుగు భారీ బహిరంగ సభలో 16 రాష్ట్రాల నుంచి వచ్చే ప్రతినిధులతో 29 30 తారీకులలో జరిగే మహాసభలలో రైతులు కూలీలు, విద్యార్థులు, మేధావులు అన్ని వర్గాల ప్రజలు వేలాదిగా పాల్గొని సభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా మండల నాయకులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, కోయల శ్రీనివాస్, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి వై. జానకి, బాటయ్య, రాంబాబు, గురవయ్య, బి. వీరు, డి. రామ్మూర్తి, ఎం. వెంకన్న, పుల్లన్న, గురవయ్య, లక్ష్మి , మంగమ్మ పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,ఖమ్మం జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికలకు 41 మంది నామినేషన్ల దాఖలు

- ఎన్నికల అధికారి,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,ఖమ్మం జిల్లా శాఖ తదుపరి మేనేజింగ్ కమిటీ ఏర్పాటుకు సంబంధించి సాధారణ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైందని,ఎన్నికలలో పోటీ చేయాలనుకునే అభ్యర్థుల నుంచి గురువారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించగా, మొత్తం 41 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని జిల్లా ఎన్నికల అధికారి / ముఖ్య ప్రణాళికా అధికారి ఏ. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 25న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నట్లు,నామినేషన్ల ఉపసంహరణకు సెప్టెంబర్ 26న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు గడువు ఉన్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. పోటీదారుల తుది జాబితాను సెప్టెంబర్ 26న మధ్యాహ్నం 3.00 గంటలకు ప్రకటించనున్నట్లు తెలిపారు.పోలింగ్ ను అక్టోబర్ 4,2026న ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు స్థానిక టీటీడీసీ భవనం, ఇల్లందు క్రాస్ రోడ్ లో నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వల్లభనేని గురవయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీమంత్రి పువ్వాడ



**కారేపల్లి, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని విశ్వనాథ పల్లి గ్రామానికి చెందిన మాజీ ఆర్టీవో మెంబర్,బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వల్లభనేని రామారావు తండ్రి మాజీ కారేపల్లి సొసైటీ చైర్మన్ వల్లభనేని గురవయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గురువారం విశ్వనాథపల్లిలోని గురవయ్య నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.గురవయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ,ముత్యాల సత్యనారాయణ,కూరాకుల వలరాజు,వీరు నాయక్,లక్ష్మణ్ నాయక్, దేవభక్తిని కిషోర్,వెంకయ్య, శ్రీనివాసరావు,సురేష్, వీరేందర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం సందర్భంగా భీక్యా తండాలో ఉట్టి కొట్టే కార్యక్రమం

- అజ్మీర వీరన్న

**కారేపల్లి, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని బికేతండ గ్రామంలో గురువారం వినాయక నిమజ్జనం సందర్భంగా ఉట్టిగొట్టే కార్యక్రమాన్ని టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల కార్యదర్శి అజ్మీర వీరన్న ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా గ్రామంలో ఈ కార్యక్రమం 20 ఏళ్లుగా కొనసాగుతున్నది,గ్రామ యువకుల ఆధ్వర్యంలో ఘనంగా ఈ వేడుక నిర్వహిస్తాము. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆనందోత్సవాలతో సందడి చేస్తారు. ప్రతి ఏడాది నవరాత్రుల్లో భాగంగా గణేష్ నిమజ్జనానికి ముందు సుమారు మూడు గంటల పాటు ఈ వేడుకను జరుపుకుంటారు. తొమ్మిది రోజులపాటు గ్రామంలో గ్రామస్తులు వినాయకుని మండపం వద్ద సందడిగా గడిపి చివర రోజు అన్నదానాన్ని ప్రతి ఏడాది ఏర్పాటు చేస్తారు. గ్రామంలో వినాయకుని మండపం వద్ద గ్రామానికి చెందిన భూక్యా ప్రశాంత్ దంపతులు దేవుని చేతుల్లో ఉన్న లడ్డును 12516 రూపాయలకు పాటను పాడారు.ఎన్నో ఏళ్లుగా గ్రామంలో ఉట్టిగొట్టే కార్యక్రమాన్ని మండలంలో ఎక్కడా లేనివిధంగా మా గ్రామంలో జరుపుకుంటారని అన్నారు. గ్రామంలోని యువకులు అందరూ కలిసి వినాయకుని నిమజ్జనం రోజు యువత సందడిగా నృత్యాలు చేస్తూ వినాయకుని నిమజ్జనం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ భూక్యా రాజేష్, గ్రామస్తులు వాంకుడోత్ బావు సింగ్, రాంకీ, నందియా, లచ్చు నాయక్, కిషోర్, రామకృష్ణ, కిరణ్,రమేష్, చంటి, వంశీ, దేవిలాల్, తరుణ్, పండు, సాయి, రాఘవేంద్ర, రామ్ చరణ్, జగన్, పవన్, మెట్టు, సురేందర్, సురేష్, హోంబ, ధరావత్ కిరణ్, చిట్టి, అరవింద్, అఖిల్ , గణేష్, సంతోష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## రావోజీ తండాలో స్వచ్ఛత హీ కార్యక్రమం



**కారేపల్లి, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని రావోజి తండాలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం హోమ్ కంపోస్టింగ్ ఎలా చేయాలో, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదు అని, చెత్త వేస్తే జరిమాణాలు విధించడం జరుగుతుందని, గ్రామపంచాయతీ ట్రాక్టర్లు లో నాలుగు రకాలుగా చెత్తను వేరు చేసి, ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.గ్రామాలలోని ప్లాస్టిక్ ను వాడకుండా, గుడ్డ సంచులు ఉపయోగించుకోవాలని అవగాహన కల్పించడంజరిగింది. పర్యావరణాన్ని కాపాడాలని అవగాహన కల్పించడం జరిగింది. తడి చెత్త, పొడి చెత్త, హానికర మైన చెత్త, సానిటరీ వ్యర్థాల పై కార్యక్రమాలు చేపట్టటం, అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ భూక్య బాలు , కార్యదర్శి కే అనిల్ కుమార్, అంగన్వాడి టీచర్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వేంసూరు తొలి ఎంపీపీ కిన్నెర వెంకటేశ్వరరావు మృతి



**వేంసూరు సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి** వేంసూరు మండలం తొలి ఎంపీపీగా సేవలందించిన కుంచపర్తి గ్రామానికి చెందిన కిన్నెర వెంకటేశ్వరరావు అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్నిమండలానికి చెందిన వేంసూర్ మండల సీనియర్ నాయకులు చల్ల సత్యనారాయణ రెడ్డి ఎండి ఫైజుద్దీన్ లోక వెంకటేశ్వరరావు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మాజీ మంత్రి జలగం ప్రసాద రావు ఫోన్‌లో కిన్నెర వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వెంకటేశ్వరరావు మృతి మండలానికి తీరని లోటని నాయకులు పేర్కొన్నారు.

## మెనూ అమలు చేస్తున్నారా...!

- **కంటికి రెప్పలా చూసుకోవాలి**



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి:**ప్రభుత్వ వసతి గృహంలో విద్యార్థులకు మెనూ ను ఖచ్చితంగా అమలు చేయాలని నేలకొండపల్లి తహశీల్దార్ పి.రాంప్రసాద్ ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ వసతి గృహం ను గురువారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. వంట గదులకు వెళ్లి నిత్యవసర సరుకులను, వంటలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. మెనూ బోర్డు ను పరిశీలించి..రోజు వారీగా మెనూ 'ను అందిస్తున్నారా అని విద్యార్థినులను అడిగి . తెలుసుకున్నారు. వారి విద్యా ప్రగతి ని పరిశీలించారు. వారితో కలిసి –భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... విద్యార్థులు వసతి గృహం లో ఉన్నప్పటికీ ఇంటి వద్ద ఉన్న ఫీలింగ్ కలిగేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. వారిని కంటికి రెప్పలా చూసుకోవాల్సిన బాధ్యత వసతి గృహం అధికారులు, సిబ్బంది పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధుసూధన్రావు ఉన్నారు.

## మండలంలో ఘనంగా గణనాథుల శోభాయాత్ర,నిమజ్జనాలు





- **భక్తిశ్రద్ధలతో సాగిన గణేశుడి ఊరేగింపులతో, నృత్యాలతో మార్మోగిన వీధులు**

**కారేపల్లి,సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి** :వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 11వ రోజు గురువారం గణనాథుల శోభాయాత్రలు,నిమజ్జన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సింగరేణి మండలంలోని వివిధ గ్రామాలు,కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గణనాథులను శోభాయాత్రగా నిమజ్జన ప్రాంతాలకు తరలించారు.భక్తులు పెద్ద సంఖ్యలో శోభాయాత్రల్లో పాల్గొని గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేశారు.డప్పులు, బ్యాండ్ మేళాలతో ఉత్సాహంగా సాగిన ఊరేగింపులు భక్తులను ఆకట్టుకున్నాయి.యువత, మహిళలు,చిన్నారులు, దివ్యాంగులు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి వీడ్కోలు పలికారు. మండలంలోని పలు ప్రాంతాలతో పాటు భాగ్య నగర్ తండాలో వినూత్న రూపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాలపై గణనాథులను అలంకరించి ఊరేగింపు నిర్వహించారు.శోభాయాత్రలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు,పోలీసులు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. నిమజ్జన ప్రాంతాల్లో కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు.గణనాథుల నిమజ్జన కార్యక్రమంతో గ్రామాలలో వినాయకుని మండపాల వద్ద భక్తుల సందడి ముగిసింది.

## ముమ్మరంగా చేయూత పింఛన్ల పరిశీలన



**కారేపల్లి, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి :** సింగరేణిమండలం,అప్పాయిగూడెం గ్రామ పంచాయతీలో చేయూత పింఛన్ల వెరిఫికేషన్ గురువారం ఎంపీడీవో బి. పద్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. పింఛన్ లబ్ధిదారుల పూర్తి వివరాలను పరిశీలించి, క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి చేయూత పింఛన్ వస్తుంది అనర్హులను పరిశీలించి తొలగించడం జరుగుతుందని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండు ప్రవీణ్ కుమార్, కార్యదర్శి బి. కృష్ణవేణి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## తుపాన్ ప్రభావం ప్రధాన రహదారిపై విరిగి పడిన చెట్లు

- **సత్తుపల్లి -విజయవాడ రహదారిపై నిలిచిన వాహనాలు**
- **వెంటనే స్పందించిన లచ్చనగూడెం సర్పంచ్ చక్రదర్**



**వేంసూరు సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి** మండలంలో తుఫాను కారణంగా అనేక చెట్లు నేలకొరిగాయి మరి ముఖ్యంగా సత్తుపల్లి నుండి విజయవాడ వెళ్లే రహదారిలో లచ్చన గూడెం పరిసర ప్రాంతాల్లో ప్రధాన రహదారిపై చెట్లు విరిగిపడి వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి గత రెండు రోజులగా కురుస్తున్న వర్షాలు కారణంగా తుఫాను ప్రభావంతో ఈదురు గాలులు పెద్ద ఎత్తున రావటం వల్ల ప్రధాన రహదారిపై ఎత్తుగా పెరిగిన ఈ చెట్లు ఒక్కసారి విరిగి పడి ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగింది వెంటనే స్పందించిన లచ్చన గూడెం సర్పంచ చక్రధర్ స్థలానికి వెళ్లి విరిగిపడిన చెట్లు జెసిపి సహాయం తో విరిగిపడిన చెట్లను తొలగించి ట్రాఫిక్ ఎటువంటి ఇబ్బంది కలగకుండా వెంటనే స్పందించి క్లియర్ చేశారు వాహనదారులను ఆనందం తో ఊపిరి పీల్చుకొని లచ్చన గూడెం సర్పంచ్ చక్రదర్ కు కృతజ్ఞతలు తెలియజేసారు<.

## చొప్పకట్లపాలెంలో పడకేసిన పారిశుధ్యం

- **సర్పంచ్ మాట కూడా లెక్కచేయని మల్టీపర్పస్ వర్కర్లు**
- **ఒకరు వస్తే మరొకరు సెలవు పెడుతూ కాలయాపన**
- **సర్పంచ్ ఆదేశాలను బేఖాతరు చేస్తున్న తీరు**
- **వర్షాలతో తీవ్రమవుతున్న భయం**
- **డ్రైనేజీ లో మురుగు నీరు పోక ఇళ్ల ముందుకు చేరుతున్న వైనం**
- **పంచాయతీ కార్యదర్శి కి మొరపెట్టుకున్న ఫలితం లేదంటున్న స్థానికులు**
- **సర్పంచ్ తో మాట్లాడి బయటి కూలీలతో పనిచేయిస్తాము అంటున్న కార్యదర్శి**
- **పారిశుద్ధ సమస్యను పరిష్కరించాలని కోరుతున్న గ్రామస్తులు**

**బోనకల్, సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి ):**మండల పరిధిలోనీ చొప్పకట్లపాలెం గ్రామ 10వ వార్డ్ బీసీ కాలనీలో పారిశుధ్య నిర్వహణ పూర్తిగా పడకేసింది. డ్రైనేజీ లో పేరుకుపోయిన చెత్తాచెదారం, ప్లాస్టిక్ బాటిళ్లను తొలగించకపోవడంతో మురుగు నీరు నిలిచిపోయి దుర్వాసన వెదజల్లుతోంది. దీనితో ప్రజలు రోగాల బారిన పడే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయని అంటున్నారు. స్థానికులు గత నెల రోజులుగా పంచాయతీ కార్యదర్శికి మొరపెట్టుకుంటున్నా ఫలితం లేదంటూ బీసీ కాలనీవాసులు అంటున్నారు. బాధితులు తమ ఇళ్ల ముందు నిలిచిపోయిన మురుగు సమస్యపై పంచాయతీ కార్యదర్శిని నిలదీయగా, "మల్టీపర్పస్ వర్కర్లు షెడ్యూల్ ప్రకారం వచ్చి పనిచేస్తారు" అని చెప్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. తీరా చూస్తే గ్రామంలో మల్టీపర్పస్ వర్కర్లు ఒకరు వస్తే మరొకరు రాకుండా, కావాలనే సెలవులు పెడుతూ పనులను గాలికి వదిలేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. సర్పంచ్ చెప్పినా కూడా వర్కర్లు లెక్కచేయడం లేదని, స్వయంగా కార్యదర్శి కూడా "నేనేం చేయను అని సమాధానం చెబుతున్నట్లు స్థానికులు అంటున్నారు. కార్యదర్శి సర్పంచ్ తో మాట్లాడి బయటి కూలీలతో పనిచేయిస్తా" అని సమాధానం చెప్పడం అధికారుల నిస్సహాయతకు అద్దం పడుతోంది. రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు కాల్వల్లో నీరు ముందుకు నిల్వ ఉండిపోవడంతో, ఆ మురుగు నీరు పైకి ఉబికి వచ్చి ఇళ్ల ముందుకు చేరుతోంది. డ్రైనేజీలో పూడిక తీయకపోవడంతో దోమలు విజృంభించి అంటురోగాలు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న మల్టీపర్పస్ వర్కర్లపై చర్యలు తీసుకోవాలని, వెంటనే డ్రైనేజీలో పూడిక తీయించి పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.